నేటి దినపత్రిక
సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 19 ఏప్రిల్ 2025 | పేజీలు 8

# వెంకన్న సన్నిధిలో వేమిరెడ్డి దంపతులు



నెల్లూరు, మేజర్‌న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని శుక్ర వారం నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కోవూరు ఎమ్మె ల్యే, టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతు లు దర్శించుకున్నారు. వేమిరెడ్డి దంపతులతో పాటు తనయులు అర్జున్ రెడ్డి, ఐశిత దంపతులు, శ్రీనివాసులు రెడ్డి, నీలిమా రెడ్డి స్వామివారిని దర్శించుకుని వెంకన్న ఆశీస్సులు అందుకున్నారు.

### మానవాళి కోసం జీసస్ మహాత్యాగమే

# గుడ్ ఫ్రైడే : ఆదాల



నెల్లూరు, మేజర్‌న్యూస్ : కరుణామయుడైన ఏసు ప్రభువును శిలువ వేసిన గుడ్ ఫ్రైడే రోజు, ఆ తరువాత ఆయన పునరు జ్జీవించిన ఈస్టర్ సండే రోజు ఈ రెండూ మానవాళి చరిత్రను మలు పు తిప్పిన ఘట్టాలని మాజీ ఎంపీ ఆదాల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మానవాళిపట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువు ల పట్ల క్షమ, ఆకాశమంతటి సహ నం, అవధులు లేని త్యాగం ఇది జీసస్ జీవితం మానవాళికి ఇచ్చిన సందేశమని ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

### నగర కార్పొరేషన్

# ఇంచార్జి కమిషనర్‌గా వైఓ నందన్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగర కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్‌గా వైఓ నందన్‌ను నియ మించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభు త్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యా యి. ఇప్పటివరకు ఆయన నెల్లూరు అదనపు కమిషనర్‌గా విధులు నిర్వ హిస్తున్నారు. విధుల్లో కష్టపడే నైజం ఉండడంతో నెల్లూరు నగర కమిషన ర్‌గా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఇప్పటివరకు కమిషనర్‌గా పని చేసిన సూర్యతేజ బదిలీ అయిన సంగతి తెలిసిందే.

# కార్పొరేషన్‌కు సీనియర్ కమిషనర్ కావలెను



నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :

**గాడి తప్పిన నెల్లూరు నగరపాలక సంస్థకు.. గాడిలో పెట్టేందుకు సీనియర్ కమిషనర్‌ను నియమిస్తే బాగుంటుందని పలువురు అంటున్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో అకౌంట్స్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, శానిటేషన్, జనన మరణాలు విభాగం, ఆడిటింగ్.. పలు విభాగాలు ఉన్నాయి. నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఉన్న అధికారి ఈ విభాగాలపై పట్టు సాధిస్తేనే ఇక్కడ కమిషనర్‌గా రాణించగలరు. ఇక్కడ నూతన ఐఏఎస్ అధికారులను ఎటువంటి అనుభవం లేకుండా ఉన్నవారిని కమిషనర్లుగా నియమిస్తుండడంతో వారిలో కొందరికి అవగాహన లేకపోవడం.. ఇక్కడున్న కొంత మంది ఉద్యోగులు చెప్పిందే వారు వినే పరిస్థితి ఏర్పడింది.**

నగర పాలక సంస్థ కమిషనర్లుగా గతంలో టీఎస్ఆర్ ఆంజనేయులు, జాన్ శాంస న్, పివివిఎస్ మూర్తి, అలీం బాషా తదితరులు ప్రజలు, ఉద్యోగులతో మంచి సంబంధాలు కలిగి ఉండేవారు. తరువాత నగరపాలక సంస్థ కమి షనర్‌గా తొలి ఐఏఎస్ అధికారిగా కెవిఎన్ చక్ర ధర్‌బాబును నియమించారు. ఆయన నగరపాల క సంస్థలో ఎన్నో సంస్కరణలు చేపట్టారు. నగర పాలక సంస్థ ఆదాయాన్ని పెంచారు. అయితే అప్పటి రాజకీయ ఒత్తిడి వల్ల ఆయన 6 నెలలకే బదిలీ కావాల్సి వచ్చింది. తరువాత వచ్చిన అధికారులు కమిషనర్లుగా పెద్దగా ఎవరు రాణించలేకపోయారు. అయినప్పటికీ రాజకీయ నాయకులు మాత్రం నగరపాలక సంస్థ కమిషన ర్లుగా ఐఏఎస్ అధికారులనే నియమిస్తూ వచ్చా రు. అయితే అనుభవం ఉన్న ఐఏఎస్ అధికా రులను కమిషనర్లుగా నియమిస్తే వారికి ఉన్న అనుభవంతో నగరపాలక సంస్థ మరింత అభివృ ద్ధి చెంది.. ఆదాయ బాటలో పయనించనుంది. అలాకాకుండా కొత్తవారిని మున్సిపల్ శాఖతో ఎటువంటి అనుభవం లేని వారిని కమిషనర్లుగా నెల్లూరుకు నియమించడంతో ఇక్కడ అభివృద్ధికి నోచుకోకపోగా, వారు ఎక్కువ కాలం ఉండలేని పరిస్థితి ఏర్పడింది. ఆయా విభాగాల్లో వారికి పట్టులేకపోవడంతో ఇక్కడున్న కొందరు ఉద్యోగులు వారి ఇష్టానుసారంగా -2లో

### వరుస హత్యలతో..

# ఇద్దరు సీఐలపై వేటు



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

నెల్లూరు నగరంలో జరుగుతున్న వరుస హత్యలతో ప్రజలకు కంటిమీద కునుకు లేదు. గత రెండు రోజుల క్రితం వరుసగా జరిగిన హత్యలపై డీజీపీ సీరి యస్ కావడంతో టూటౌన్ సీఐ అన్వర్ బాషా, 5వ టౌన్ సీఐ శ్రీనివాసులు రెడ్డిలపై శుక్రవారం బదిలీ వేటు వేశారు. ఈ మధ్య కాలంలో 15కి పైగా హత్యలు.. అనేక హత్యాయత్నాల కేసులు నమోదు కావడంతో డీజీపీ సీరి యస్ అయ్యారు. ఈ హత్యల వెనక రాజకీయ వైట్ కాలర్ ఒత్తి ళ్లు ఉండడంతో పోలీసు అధికారు లు కూడా ఏమీ చేయలేని స్థితి లో ఉన్నారు. ప్రభుత్వం మారినప్పటి నుంచి నెల్లూరులో జరుగుతున్న వరుస హత్యలను అరికట్టేందుకు పోలీస్ బాస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న నేరప్రవృత్తి వల్ల నగరవాసులను ఆందోళ నకు గురి చేస్తున్న పరిణామం. ఈ నేపథ్యంలో పోలీస్ అధికారులు రెండు రోజుల నుంచి అర్ధరాత్రి సమయం లో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. ఈ తనిఖీల్లో 18 మంది అనుమానితులను పోలీసులు అదుపులో తీసుకున్నారు. వారి దగ్గర నుండి కత్తులు బయట పడడంతో పోలీసులు నివ్వెర పోయారు. తనిఖీల్లో బయటపడ్డ కత్తులను స్వాధీనం చేసుకొని పోలీసులు విచారణ చేపడుతున్నారు.



### జిల్లా అభివృద్ధికి అధికారులు

# కృషి చేయాలి

2లో

### జిల్లా ప్రత్యేక అధికారి డా. యువరాజ్



**వినూత్న ఆలోచనలు, టీంవర్క్‌తో జిల్లా అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ యువరాజ్ సూచించారు.**



### పార్టీ నేతలతో

# మంత్రి నారాయణ సమీక్ష

**నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రజాసమస్యల పరిష్కారానికి డివిజన్ బాధ్యులు కృషి చేయాలని మంత్రి నారాయణ తెలియజేశారు.**

లోపల పేజీలో

# జిల్లా అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

## జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ యువరాజ్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వినూత్న ఆలోచనలు, టీం వర్క్‌తో జిల్లా అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని, జిల్లాలోని వనరులను, ప్రజావసరాలను గుర్తించి అన్ని స్థాయిల్లోని డేటాను అనుసంధానం చేసి జిల్లాను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఎన్.యువరాజ్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు నియమించిన జిల్లా ప్రత్యేక అధికారి, పరిశ్రమలు, వాణిజ్య శాఖల కార్యదర్శి యువరాజ్ శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లా కలెక్టర్ ఆనంద్ వివిధ రంగాల్లో జిల్లా ప్రగతిని ఆయనకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి యువరాజ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలన ద్వారా మాత్రమే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, కిందిస్థాయిలో అధికారులు చేసిన ప్రయోగాల ద్వారా మాత్రమే ఉన్నతంగా తీర్చిదిద్దుతాయన్నారు. జిల్లాలోని అధికారులతో స్ట్రాటజిక్ కోర్ గ్రూప్‌ను తయారు చేసి ప్రజావసరాలను తెలుసుకొని, అందుబాటులో ఉన్న వనరులతో జిల్లాను అన్ని రంగాల్లో అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. నేటి ఆధునిక సమాజంలో వివిధ మార్గాల ద్వారా సమాచారాన్ని సేకరించడం సులువని, దానిని క్రోడీకరించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. అదేవిధంగా టూరిజం పరంగా జిల్లాను అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. జిల్లాలోని పుణ్యక్షేత్రాలు, బీచ్, ఇతర ప్రముఖ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ టూరిజం ప్యాకేజీ నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నేటి యువత ట్రెక్కింగ్ చేసేందుకు ఆసక్తిగా ఉన్న దృష్ట్యా, అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్‌కు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. స్వయం సహాయక సంఘాలలోని మహిళలు ఎంటర్ప్రెనుర్స్‌గా మారేందుకు తోడ్పాటు అందించాలన్నారు. అలాగే జిల్లా జిడిపి పెరిగేందుకు సర్వీస్ సెక్టార్‌లోని అగ్రికల్చర్, హార్టికల్చర్ తదితర రంగాల్లో వృద్ధి సాధించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు చేయూతనిస్తూ, వెనుకబడిన వాటిని ప్రోత్సహించాలన్నారు. టిడ్కో గృహాలలో ఎక్కువ మందిని చేరేవిధంగానూ, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలు రొటీన్‌గా చేసే ఉత్పత్తులు కాకుండా కొత్తవాటిపై దృష్టి పెట్టేవిధంగా మెప్మా అధికారులు కృషి చేయాలన్నారు. స్కూల్ హెల్త్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాలికలు రక్తహీనత లేకుండా చేయవచ్చునన్నారు. పేదలకు ఉపాధి, భూగర్భ జలాలు పెంచే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలన్నారు. పథకాలు సమర్థవంతంగా అమలు చేయుటకు అధికారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, డిఆర్ఓ ఉదయ భాస్కరరావు, ఆర్డీవోలు అనూష, వంశీకృష్ణ, పావని, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ నేతలతో మంత్రి నారాయణ సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని, ప్రజాసమస్యల పరిష్కారానికి డివిజన్ బాధ్యులు కృషి చేయాలని మంత్రి నారాయణ తెలియజేశారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి నారాయణ మాట్లాడుతూ.. పారిశుధ్య పనులపై నిత్య పర్యవేక్షణ ఉండాలని, రోజుకు 8 గంటలు డివిజన్‌లో పర్యటించాలని, అదేవిధంగా అభివృద్ధిపనుల్లో నాణ్యతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని డివిజన్ల పరిధిలోని నాయకులకు ఆయన సూచించారు. సుపరి పాలన అందిస్తేనే ప్రజాక్షేత్రంలో రాణించగలమని.. గత ప్రభుత్వం తప్పిదాలు చేసినందు వల్లే వైసీపీ ఘోర పరాజయం పాలైందని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, సిటీ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మామిడాల మధు, మాజీ కార్పొరేటర్ సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ విజేత, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌కు సీనియర్ కమిషనర్ కావలెను

*(మొదటి పేజీ తరువాయి)*

వ్యవహరించారు. దీంతో కొన్ని విభాగాల్లో అవినీతి ఆరోపణలు రావడం జరిగింది. నగరపాలక సంస్థకు ఒక అనుభవం ఉన్న అధికారి ఉంటే నగరం ఎంతో అభివృద్ధి చెంది ప్రజలకు మేలు జరగనుంది. వచ్చిన కొందరు అధికారులు, ప్రజలతో సంబంధాలు లేకపోవడం, ఫోన్ చేసినా స్పందించకపోవడం జరిగేది. దీంతో ప్రజలు తమ గోడు ఎవరికి చెప్పుకోవాలని బాధపడేవారు. ఇక్కడ కొందరు ఉద్యోగులు అనుభవం లేని ఆ కమిషనర్లుకు తప్పుడు సలహాలు ఇస్తూ.. పబ్బం గడుపుకొనే వారని పలువురు అంటున్నారు. కొత్త వారైనా ఆ కమిషనర్లు వారికి బాగా అనుభవం ఉందని, వారి మాటలు విని ఇష్టానుసారంగా చేసి అతి తక్కువ కాలంలోనే బదిలీ కావడం జరిగేది. నగరపాలక సంస్థ పరిధిలో 54 డివిజన్‌లున్నాయి. అదేవిధంగా నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఉన్నాయి. వాటిలో 29 డివిజన్‌లు నగర పరిధిలో రాగా, 25 డివిజన్‌లు రూరల్ పరిధిలోకి వస్తాయి. ఆయా నియోజకవర్గాల్లో ప్రజలు ఎంతో అభివృద్ధి జరుగుతుందని ఆశించినప్పటికీ అనుకున్న విధంగా నగరంలో అభివృద్ధి కనిపించకపోవడం విశేషం. నగర నియోజకవర్గంలో మంత్రి నారాయణ ఉండగా, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఉన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం కూడా ఉండడంతో అభివృద్ధికి అవసరమైన నిధులు వారు తెస్తున్నారు. నగరపాలక సంస్థలో ఇంకా పలు డివిజన్లు అభివృద్ధి చెందాల్సి ఉంది. నగరపాలక సంస్థలో అనుభవం ఉన్న కమిషనర్ ఉంటే ఇంకా నగరాభివృద్ధి జరగనుంది. రాష్ట్రంలోనే నెల్లూరుకు ఆదాయ వనరులు ఎక్కువ వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే ఒక పక్క సిబ్బంది కొరత, మరో పక్క సీనియర్ అధికారులు లేకపోవడంతో నగరపాలక సంస్థలో ఆశించిన అభివృద్ధి కనిపించడం లేదని పలువురు అంటున్నారు. అధికారులకు కార్పొరేటర్లతో కూడా సఖ్యత లేకపోవడంతో చాలా మంది కార్పొరేటర్లు నగరపాలక సంస్థకు దూరంగా ఉంటున్నారు. గతంలో ప్రజా ప్రతినిధులు నిత్యం వచ్చి నగరపాలక సంస్థలో జరుగుతున్న కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులకు సూచనలు ఇచ్చేవారు. దీంతో వారు తామేమైనా తప్పు చేస్తే వారి చేతిలో ఇబ్బంది పడతామని జాగ్రత్తగా వ్యవహరించేవారు. అయితే కొందరు అధికారులు ప్రజాప్రతినిధులకు తెలియకుండానే నిర్ణయాలు తీసుకోవడం.. అవి వివాదాస్పదంగా మారడం జరుగుతున్నాయి. ఇక్కడ కొంత మంది ఉద్యోగులు ఇక్కడ దీర్ఘకాలంగా తిష్ట వేసి అధికారులను తప్పుదారి పట్టిస్తుండడంతో నగరపాలక సంస్థలో ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు అంటున్నారు. అనుభవం ఉన్న కమిషనర్‌ను నియమిస్తే.. నెల్లూరు నగరపాలక సంస్థ రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానానికి వచ్చే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు అభివృద్ధి ప్రదాత, సేవా తత్పరుడు, ప్రియ తమ నేత నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. నెల్లూరులో ని కనుపర్తిపాడు సమీపంలో గల వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే రక్తదాన శిబిరంలో రెడ్‌క్రాస్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నారాయణ హాస్పిటల్స్, నోవా బ్లడ్‌బ్యాంక్ వంటి సంస్థలు పాల్గొననున్నాయి. ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసేందుకు ఇప్పటికే యువత స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఈ మేరకు రక్తదాన శిబిరానికి అవసరమయ్యే అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే బెడ్లు ఏర్పాటు చేయగా.. ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వ్యక్తిగత సహాయకులు సాంబశివరావు కుమార్తె ప్రియాంక, అర్జున్ వివాహ మహోత్సవం కార్యక్రమానికి గురువారం రాత్రి విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో జరగగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నేడు స్వచ్ఛ దివస్.. ఎంపీడీవో



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిస్తామని ఆత్మ కూరు ఎంపీడీవో పి.ఐజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఈ (ఎలక్ట్రానిక్) వ్యర్థాల నిర్వహణపై అన్ని గ్రామ పంచాయతీలలో అవగాహన కల్పించవలసినదిగా అందరూ పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది అందరిని కోరారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, పొదుపు గ్రూపు సభ్యులు, ఆయా గ్రామ పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలు అందరినీ కలుపుకొని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆయన కోరారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ వస్తువులు టీవీలు, ఫ్రిజ్‌లు, ఎయిర్ కూలర్స్, కంప్యూటర్లు, లాప్టాప్‌లు, వాషింగ్ మిషన్లు మొదలైన పాతబడిన వినియోగంలో లేని వస్తువులను ఇళ్లలోను, గ్రామాలలోనూ వాటి వల్ల కాలుష్యం ఏర్పడకుండా, ప్రమాదం జరగకుం డా వాటిని సేకరించి గ్రామ పంచాయతీ ద్వారా కానీ, ఈ వ్యర్థాలు కలెక్షన్ చేసే వారి ద్వారా కానీ రీసైక్లింగ్ యూనిట్లకు పంపడం గానీ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ వారికి అందజేయడం గాని చేయాలని, గ్రామాలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల వలన పర్యావరణ, ఆరోగ్య హాని లేకుండా తగు చర్యలు తీసుకునవలసినదిగా అందరూ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందిని, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులుగా ఉన్న మండల స్థాయి అధికారులను ఐజాక్ ప్రవీణ్ కోరారు.

# 30 ఏళ్ల కళ నెరవేర్చిన గొప్ప యోధుడు మందకృష్ణ మాదిగ

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయడంతో నేడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వింజమూరు బంగ్లా సెంటర్‌లో ఎంఆర్పీఎస్ మండల ఇన్‌చార్జ్ గోచిపాతల ఆనంద్‌రావు మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పాటు అలుపెరుగని పోరాటం చేసి నేడు ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగలకు సాధించి పెట్టిన గొప్ప పోరాట యోధుడని అలాంటి నాయకుడికి పాలాభిషేకం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన నాయకత్వంలో పని చేయడం చాలా గర్వాంగా ఉందన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఎందరో అమరుల త్యాగ ఫలితంతో మందకృష్ణ మాదిగ ఎన్నో పోరాటాలు, నిర్బంధాలు ఎదుర్కొని జైలు జీవితం గడిపి నేడు ఎస్సీ వర్గీకరణ సాధించారని, నేడు మాదిగలను ఈ దేశంలో ఉన్నత శికరాలకు చేర్చిన గొప్పనేత అని కొనియాడారు. అయితే ఎస్సీ వర్గీకరణ అమలులో ఈదేశ ప్రధాని నరేంద్ర మోడి చొరవ మరువలేనిదని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మంద సుజాత మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లెల తిరుమలేష్ మాదిగ, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగపట్ల వెంగయ్య, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ, మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, గంగపట్ల సురేష్ మాదిగ, గంగపట్టల నాగరాజు మాదిగ, పందిటి రాజేంద్ర మాదిగ, బి.లక్ష్మణ్ మాదిగ, చెంచల రాకేష్ మాదిగ, అంకి జేమ్స్, గంగపట్ల వెంగళరావు, గంగపట్ల శివ, మల్లెల రాజశేఖర్, గంగపట్ల పెంచల రావు, అంకి వెంకటేష్, అంకి శామ్యూల్, ఎం.వెంకటేష్, ఎ.సుబ్బరాయుడు, మల్లెల రాజా,గంగపట్ల వెంగళరావు, గంగపట్ల ప్రకాష్, జి.ప్రసన్న, ఎన్.మెగాజోన్, జి.లోకేష్, ఎ.లాజర్ జి.వెంగళరావు, బాల వెంగయ్య, ప్రవీణ్, కె.అంకయ్య, దస్తగిరి, సాత్రిక్, వెంగళకృష్ణ, ఎ.చరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో తదితరులు పోల్గొన్నారు.

# పెట్రోల్‌బంకులు, గ్యాస్‌గోడౌన్లల్లో జాగ్రత్తలు పాటించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పెట్రోల్‌బంకులు, గ్యాస్‌గోడౌన్లవద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు పాటించాలని ఆత్మకూరు ఇన్‌చార్జ్ అగ్నిమాపకాధికారి కె.శ్రీనివాసరావు కోరారు. అగ్నిమాపకవారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పెట్రోల్‌బంకులు, గ్యాస్‌గోడౌన్లవద్ద అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు, పాటించాల్సిన, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారు ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపకాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పెట్రోల్‌బంకుల వద్ద అన్ని నిబంధనల మేరకు అగ్నిప్రమాదనివారణ జాగ్రత్తలు పాటించాలని, గ్యాస్‌గోడౌన్లలో కూడా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినపుడు నిరోధక చర్యలు ప్రాథమికంగా ఎలా తీసుకోవాలనే అంశాలను వారు ప్రయోగాత్మకంగా వివరించారు. బహిరంగ మంటలను అనుమతించరాదని, ఆ మంటల నుండి నిప్పురవ్వలు ఎగిసిపడి సమీపంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, వంట పొయ్యివద్ద వంటచెరుకు నిల్వ ఉంచరాదని పేర్కొన్నారు. ప్రజలు తగిన అవగాహనతో వంటపొయ్యిని వినియోగించవెంటనే నిప్పులను ఆర్పివేయాలని పూరిగుడిసెల్లో కిరోసిన్ దీపాలను తగినంత రక్షణతో వినియోగించుకోవాలని, గుడిసెల్లో విద్యుత్‌వైర్ల జాయింట్లు లేకుండా చూసుకోవాలని, విద్యుత్‌వైర్ల క్రింద గడ్డివాములు వేయరాదని, ఎండుగడ్డిని వాహనాల్లో తరలించే సమయంలో విద్యుత్‌వైర్లు తగలకుండేలా వేసుకోవాలని, నివాసగృహాల్లో కిరోసిన్, డీజిల్, పెట్రోల్‌ను రక్షణలేకుండా నిల్వ ఉంచరాదని, అగ్నిప్రమాదాలు జరుగకుండేలా తగు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలు జరిగిన వెంటనే



అగ్నిమాపక కేంద్రానికి సమాచారమివ్వాలని, ఇలాంటి సంఘటనల గురించి విద్యార్థులకు తమ తల్లిదండ్రులకు వివరించడంతోపాటు తాము కూడా అప్రమత్తంగా ఉండాలని శ్రీనివాసరావు కోరారు. ఈకార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సుధాకర్‌రావు, రాజేంద్ర, రబ్బాని, ఇమ్మానియేల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలు

▸ బృహత్తర మృత్యుంజయహోమం ▸ పలు సామాజికసేవా కార్యక్రమాలు : మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలను ఈనెల 20వ తేదీన ఆత్మకూరు నియోజకవర్గంలో మండల, మున్సిపల్, నియోజకవర్గ స్థాయిలో భారీ ఎత్తున నిర్వహించేలా నిర్వహించామని, ఆత్మకూరులో బృహత్తర మృత్యుంజయ హోమం నిర్వహించనున్నామని ఆత్మకూరు ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఆయన స్థానిక వ్యవసాయ మార్కెట్‌కమిటీ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి ప్రసంగిస్తూ చంద్రబాబు అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఇటు విభజనాంధ్రప్రదేశ్‌లో ఐదుదపాలుగా సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక నగరాన్నే నిర్మించారని, నేడు ఓ నూతన రాజధానిని నిర్మిస్తున్నారని, సుదీర్ఘ రాజకీయనేతగా, ముఖ్యమంత్రిగా అత్యంత ప్రాధాన్యత కలిగిన, అదీగాక 75వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆయన జన్మదినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో భారీ ఎత్తున నిర్వహించతలపెట్టామన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంతసాగరం, చేజర్ల, సంగం, మర్రిపాడు మండలాల స్థాయిలో 20వతేదీన ఉదయం 9గంటలకు చంద్రబాబు జన్మదిన భారీకేక్‌ను కట్‌చేయాలని, ఆయా ప్రాంతంలోని హాస్పిటల్స్‌లో రోగులకు రొట్టెలు, పండ్లు పంచిపెట్టాలని, సమీప పాఠశాలల్లో విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెట్టాలని రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఉదయం 11గంటలకు ఆత్మకూరులో చంద్రబాబునాయుడు జన్మదినోత్సవం సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, నిండు నూరేళ్ళు జన్మదినోత్సవాలు జరుపుకోవాలన్నారు. మున్సిపాలిటీ, మండలాల్లో కార్యక్రమాలను 10.30గంటలకల్లా పూర్తిచేసుకొని 11గంటలకు ఆత్మకూరులో జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. నియోజకవర్గ, మండల, మున్సిపల్ స్థాయిలోని అందరు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విరివిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలు కూడా అధికంగా పాల్గొనాలని రామ నారాయణరెడ్డి కోరారు. ఆత్మకూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి, నియోజకవర్గ టీడీపీ నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, ఆనం రంగమయూర్‌రెడ్డి, మెటుకూరు ధనుంజయరెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు మండల తెలుగుదేశం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, అనంతసాగరం, మర్రిపాడు, ఏఎస్‌పేట, సంగం మండలాల అధ్యక్షులు మునగపాటి సునీతాజుబ్బరాజు, ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, అబ్బూరు రమేష్ నాయుడు, గుండ్లపల్లి శ్రీనివాస యాదవ్, ఆత్మకూరు సాగునీటిసంఘం చైర్మెన్ మాదాల మస్తాన్‌నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, గంధళ్ళ వేణు, మాదాల శ్రీనివాసులు నాయుడు, షేక్ గౌస్‌బాషా, షేక్ మహబూబ్‌బాషా, కొప్పోలు రమాదేవి, పొడమేకల పెంచలయ్యయాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, మొలబంటి రాజశేఖర్, జిల్లా నాయకులు చంద్రా వెంకటసుబ్బా నాయుడు, మద్దినేని నారాయణ, మండల తెలుగుయువత అధ్యక్షుడు తలచీరు బాబునాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, కాటంరెడ్డి నారశింహారెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, నలిశెట్టి శ్రీనయ్య, దొర్నాదుల సురేష్‌బాబు, పొన్నూరు హజరత్తయ్య, జి.నాగభూషణమ్మ, రేష్మా, మంగమ్మ, చెరుకూరు పద్మావతమ్మ, తోట సుబ్బారావు, తోడేటి వెంకటయ్య, గోరీషబ్బీర్, చీర్ల వెంకటేశ్వర్లు, రబ్బాని, కొప్పోలు చిన్నపురెడ్డి, నాగినేని పెంచలనాయుడు, తూమాటి తిరుపతినాయుడు, మంత యానాదిరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వృద్ధ దంపతుల ఆత్మహత్య

▸ కనుపూరు గ్రామంలో విషాదం..

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం కనుపూరులో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రాయపనేని రమణయ్య (84), ఆయన భార్య సుబ్బమ్మ (65) అప్పుల బాధను తట్టుకోలేక గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఈ వృద్ధ దంపతులు బంధువుల నుంచి అప్పు తీసుకుని మరొకరికి ఇచ్చారు. అయితే వారు డబ్బు తిరిగి చెల్లించలేదు. ఇదే సమయంలో ఈ దంపతులకు అప్పు ఇచ్చిన వ్యక్తులు డబ్బు కోసం ఒత్తిడి చేయడంతో, చేసేదేమీ లేక మనోవేదనతో గడ్డి మందు సేవించారు. తీవ్ర అస్వస్థతకు గురైన వారిని తక్షణం ఆసుపత్రికి తరలించినా, చికిత్స పొందుతూ ఇద్దరూ మరణించారు. వారి మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటన గ్రామస్థులను కలచివేసింది. వృద్ధాప్యంలోనూ ఆర్థిక ఒత్తిడికి లోనై జీవితాన్ని కోల్పోవడం పలువురిని ఆందోళనకు గురిచేసింది.

# ప్రార్ధనా మందిరంలో గుడ్ ఫ్రైడే వేడుకలు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తోటపల్లి గూడూరు మండలం కోడూరు వేళాంగిణి ప్రార్ధనా మందిరంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు చర్చ్‌ప్రార్ధన గురువులు లూకాస్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రార్ధనలు నిర్వహించి శిలువను ఊరేగించారు. ఫాదర్ గుడ్ ఫ్రైడే ప్రాధాన్యతను వివరించారు. ఏసు ప్రభువు శిలువ వేయబడిన రోజును గుడ్ ఫ్రైడేగా పిలవడం జరుగుతుందన్నారు. నీతి న్యాయం కోసం పోరాటంతోపాటు పాపులను రక్షించే క్రమంలో యేసు క్రీస్తు బోధనలు సమాజానికి హితమార్గమని పేర్కొన్నారు. జీసస్ శిలువ వేయబడిన రోజు శుక్రవారం కావడంతో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు. ఈ ప్రార్ధనలలో సహాయ గురువులు సాగర్ బ్రదర్ జోసెఫ్ భక్తులు పాల్గొన్నారు.

# ప్రార్ధన మందిరాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు

**కావలి, మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా శుక్రవారం ఘనంగా క్రైస్తవులు వారి వారి మందిరాలలో 'గుడ్ ఫ్రైడే' వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గుడ్ ఫ్రైడే రెండు రోజుల తర్వాత ఈస్టర్ వస్తుంది 'గుడ్ ఫ్రైడే' దుఃఖాన్ని, త్యాగాన్ని సూచిస్తుంది. ఈస్టర్ ఆనందం, పునరుద్దానాన్ని సూచిస్తుంది. ఏసుక్రీస్తు సిలువలో తన ప్రాణాలు విడిచి ప్రజలను రక్షించుటకు వారి పాపాల కొరకు ఆయన మరణించారని 'గుడ్ ఫ్రైడే' గుర్తు చేసుకుంటూ ప్రార్ధనలతో స్మరించుకుంటూ, జరుపుకునే ఈ పవిత్ర దినం "గుడ్ ఫ్రైడే" అంటారు. లోక పాపాన్ని క్రీస్తు సిలువలో వారు మరణించవలసిన స్థానంలో క్రీస్తు ప్రభువు మరణించి ప్రజల పాపాలకు పరిహారం చేశాడు. అనేది గుడ్ ఫ్రైడే యొక్క నిర్వచనం. గుడ్ ఫ్రైడే దినాన ఉపవాస ప్రార్ధనలు చేస్తూ.. తాము చేసిన పాపాలను క్రీస్తునందు ఒప్పుకుంటారు. తమని తాము ఆత్మ పరిశీలన చేసుకుంటారు. క్రైస్తవులకు ఇది ముఖ్యమైన పండుగ దినం.

# అగ్ని ప్రమాదాలపై నిర్లక్ష్యం తగదు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అగ్ని ప్రమాదాలు సంబంధించినపుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని అగ్నిమాపక శాఖ ఇన్‌చార్జ్ ఫైర్ అధికారి అశోక్ కుమార్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని పెట్రోల్ బంకులు వద్ద అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రత్యక్షంగా చేసి చూపించడంతోపాటు కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. పెట్రోల్ బంకుల వద్ద ప్రమాదాలు సంభవిస్తే చేపట్టాల్సిన చర్యలను సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పెట్రోల్ బంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవీకేకు స్వాగతం పలికిన అఖిలభారత పద్మశాలి సంఘం

## పలు సమస్యలను జీవీకే దృష్టికి తీసుకెళ్లిన పద్మశాలి నేతలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ పద్మశాలి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జీవీకే రామకృష్ణని లస్సీ సెంటర్లో గల పద్మశాలి సంఘకార్యాలయం నందు పూల మొక్కతో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అఖిల భారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ సోమాగోపాల్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉండే పద్మశాలీల యొక్క సమస్యల గురించి రాష్ట్ర ఎంప్లాయిస్ అధ్యక్షులు జీవీకే రామకృష్ణ జిల్లా నేతలతో అన్ని సమస్యల మీద చర్చ జరిపారు. గత ఎన్నో సంవత్సరాలుగా మగ్గం మీద నేత పని చేసి చేసి నడుములో నొప్పులు కాళ్ళు నొప్పులు చూపు మందగించి అనారోగ్యం పాలైన నేతన్నలకు మాజీ చేనేత కార్మికులు గా గుర్తించి చేనేత గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కూటమి ప్రభుత్వం ఆ విధంగా చర్యలు తీసుకోవాలని నేతన్నలు ఎదురుచూస్తున్నారని ఆయనతో జిల్లా నేతలు అన్నారు. కేంద్ర బడ్జెట్లో నేతలకు తక్కువ నిధులు కేటాయించారని రాష్ట్ర బడ్జెట్లో కూడా తక్కువ నిధులే కేటాయించారని ఈ సందర్భంగా జిల్లా నేతలు రాష్ట్ర ఎంప్లాయిస్ అధ్యక్షుడు దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలో ఉండే ఆప్కో స్థలం మీద ప్రస్తుత ప్రభుత్వాలు ఏమైనా స్పందించి సమస్యను తీర్చే విధంగా అడుగులు ఏస్తున్నాయా లేదా అని ఆయన ఈ సందర్భంగా అడిగారు. అలాగే జిల్లాలో ఉండే చేనేత కార్మికులకు ప్రభుత్వం నుండి అర్హులకు పథకాలు వస్తున్నాయా లేదా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన నేతన్న నేస్తం ఇంకా అమల్లోకి తీసుకురావడం లేదని అంశం మీద త్వరలో ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇవ్వాలని ఈ విషయాన్ని రాష్ట్ర నేతలతో చర్చించి ఒక కార్యక్రమాన్ని రూపకల్పన చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి ఎంప్లాయిస్ నేతలు కేవీ శేషయ్య పాల్గొన్నారు.


# డీబీఎస్ కళాశాల కరస్పాండెంట్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి స్థానిక మద్దూరు పాడులో ఉన్న డీబీఎస్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లారెడ్ క్రాస్ మాజీ వైస్ చైర్మన్ తన పుట్టినరోజు సందర్భంగా 60వ సారి రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రంలో రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం 16వేలకు పైగా రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నారని రాష్ట్రంలో రక్త నిలవలు కొరత వలన ఇంకా అనేకమందికి రక్తం అవసరం ఉన్నందున, ముఖ్యంగా ఎండా కాలంలో రక్త నిలవలు తగ్గుతున్నందున యువత రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కూడా తమ మిత్రులను బంధువులను రక్తదానం మీద అవగాహన కల్పించి వారిని రక్త దాతలుగా చేసి సమాజానికి మంచి జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ సి.హెచ్. అజయ్ బాబు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. తల సేమియా పిల్లల కొరకు రెడ్రాస్ రక్తనిధి కేంద్రం నుండి రక్తాన్ని ఇవ్వడం జరుగుతుందని వారి కొరకు రక్తదాతలు రక్త కేంద్రం ద్వారా రక్తా దానం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్ మోటివేటర్ అరిగెల సాయిరాం, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదవ ఎంప్లాయిస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సమావేశం

## జిల్లా అధ్యక్షులుగా రవీంద్ర యాదవ్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక విజయ్ మహల్ గేట్ సెంటర్ సమీపంలోని శ్రీ కృష్ణ సాయి కన్వర్షన్ హాల్‌లో జిల్లా యాదవ ఎంప్లాయిస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సమావేశంను శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గెజిటెడ్ జేఏసీ అధ్యక్షులు కేవీ కృష్ణయ్య మాట్లాడుతూ.. విద్య, ఉద్యోగాలలో యాదవ కుటుంబాల ప్రాధాన్యత మరింత పెరగాలని ఆ దిశగా కృషి చేయాలని తెలియ చేసారు. చీఫ్ మార్షర్ వీ.గణేష్‌బాబు యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు నిరుద్యోగులకు సంబంధించి ట్రైనింగ్ కోసం క్యాంపస్ ఏర్పాటు చేసి విద్యాభివృద్ధితోపాటు యాదవ కుటుంబాలలో నైతిక విలువలను పెంపొందించాలని చెప్పారు అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ.. ఎస్ సంస్థ అనేది ప్రతి ఒక్కరిదని సమస్యలను కమిటి దృష్టికి తీసుకొస్తే సకాలంలో పరిష్కరిస్తామని తెలియ జేశారు. యాదవ ఎంప్లాయిస్ సొసైటీ వ్యవస్థాపకుడు రాష్ట్ర అధ్యక్షులు డీ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎస్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించిందని జిల్లాల్లో మరింత బలోపేతం చేయాలన్నారు.

### జిల్లా యాదవ ఎంప్లాయిస్ సొసైటీ నూతన కమిటీ

జిల్లా గౌరవాధ్యక్షులుగా గుమ్మడి శ్రీనివాసులు యాదవ్, ఉడత వెంకటేశ్వర్లు యాదవ్, జిల్లా అధ్యక్షులుగా ఎన్.రవీంద్ర యాదవ్, జిల్లా ప్రదాన కార్యదర్శి పీ.శ్రీనివాసులు యాదవ్, జిల్లా ఆర్థిక కార్యదర్శిగా జానకిరామ్ యాదవ్, జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా బీమురళి యాదవ్, బీ కోటేశ్వరరావు యాదవ్, జీ.గోపాల్ యాదవ్, జిల్లా కార్యదర్శులు వీ.మురళి యాదవ్, బీ.సుకుమార్ యాదవ్, పీ.జగదీష్ యాదవ్ ఎస్.కొండయ్య యాదవ్, గురవయ్యయాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు టీ.ప్రవీణ్ యాదవ్, కె.వినయ్ యాదవ్, బీ.సురేష్ బాబు యాదవ్, ఏ.బలరామయ్య యాదవ్, పిహెచ్ శ్రీనివాసులు యాదవ్‌లను ఎన్నుకున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలో టౌన్ వన్ ఫీడర్ కింద బంగ్లా సెంటర్ నుండి షఫీ హాస్పిటల్ వరకు శనివారం ఉదయం 8 గంటలు నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ట్రాన్స్కో ఏఈ ఎస్‌కే నాగూరు వలి తెలిపారు. బైపాస్ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా విద్యుత్ స్తంభాలు మార్పు నూతన లైన్ల లాగటం వలన విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని కావున వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# షటిల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా కావలి పట్టణంలోని జవహర్ భారతి కళాశాల ఇండోర్ స్టేడియంలో షటిల్ టోర్నమెంట్‌ను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సరదాగా కాసేపు షటిల్ ఆడారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. గెలిచినప్పుడు ఒదిగి ఉండాలని, ఓడినప్పుడు కృంగిపోకుండా తిరిగి విజయం కోసం ప్రయత్నించాలని క్రీడాకారులకు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమలోని ఒత్తిడిని తగ్గించుకోవడానికి కాసేపు సరదాగా క్రీడలు ఆడాలని తెలిపారు. చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా షటిల్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు.

# కళ్ళల్లో కారం కొట్టి వ్యక్తిపై దాడి..



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** కళ్ళల్లో కారం కొట్టి వ్యక్తిపై దాడి చేసిన సంఘటన పొదలకూరు పంచాయతీ పరిధిలో లింగంపల్లి తోపువద్ద శుక్రవారం రాత్రి జరిగింది. లింగంపల్లి తోపులో నివాసం ఉంటున్న పిల్లి పోగు పెంచలయ్య రాత్రి భోజనం తర్వాత తన ఇంటి బయట వాకింగ్ చేస్తుండగా పాత కక్షలు మనసులో పెట్టుకున్న చెలికా పెంచలయ్య అలియాస్ చిన్న, సంపూర్ణ దంపతులు అతని కళ్ళల్లో కారం కొట్టి దాడి చేశారు. అల్యూమినియం బీడింగ్ తో నెత్తిపై బలంగా మోదడంతో తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన బాధితుడు పిల్లి పోగు పెంచలయ్యను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్య చికిత్స అందించారు. బాధితుడి తలపై 8కుట్లు పడ్డాయి. ఈ మేరకు పొదలకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** క్రైస్తవ సోదరులు శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి పట్టణంతోపాటు మండలంలోని గండిపాలెం, వెంగళరావు నగర్, అప్పసముద్రం, కృష్ణంపల్లి, కొండాయపాలెం, దాసరిపల్లి, చెరువుపల్లి, బండగానపల్లి, అయ్యవారిపల్లి తదితర గ్రామాల్లో చర్చీలకు క్రైస్తు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. చర్చల్లో మత పెద్దలు దైవ సందేశాన్ని ఇచ్చారు. పలు చర్చిల్లో భక్తులు సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

# గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గండిపాలెం జలాశ సమీపంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం పంచమి మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో విశేషాలు అభిషేకాలు అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కాయ కర్పూరం అందజేసి మొక్కులు తీర్చుకున్నారు.

# కేంద్ర నిధులు 2వేల కోట్లు దోచుకున్న అధికారులు !

## మహాత్మా గాంధీ విగ్రహానికి బీజేపీ వినతి




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** గాంధేయవాద పోరాటంతో నెల్లూరు కలెక్టరేట్లోని మహాత్మా గాంధీ విగ్రహానికి బిజెపి నేత మిడతల రమేష్ వినతిపత్రం సమర్పించారు. కోట్లు దోచుకుంటే పదోన్నతులు! లక్షల్లో దొరికితే సస్పెన్షన్లు మోడీ సర్కార్ కేంద్ర నిధులు లబ్ధిదారులకు అందించేందుకు అవినీతిపై పోరాటం ప్రారంభించామని రమేష్ తెలిపారు. పేదల ఇళ్లకు ఇసుకను ఉచితంగా ఇచ్చారు. గృహానికి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా 15వేలు హౌసింగ్‌కు నిధులు సమకూర్చింది. జేపీ వెంచర్స్ లబ్ధిదారులకు ఇసుక సరఫరా చేసినట్లుగా 1000కోట్లు మైనింగ్ శాఖకు బదలాయించి ఆ నిధులను ఉన్నత స్థాయి అధికారులు దోచుకున్నారు. రాష్ట్ర వాటా ఇంటికి15వేలను డిపిఆర్ లోనే చూపించలేదు. 2022 సంవత్సరం ఏప్రిల్ 20నుండి స్టీల్ రేట్లు భారీగా పతనమయ్యాయి. బహిరంగ మార్కెట్లో టన్ను రూ.62 వేలు ఉండగా హౌసింగ్ అధికారులు టన్ను స్టీలు 72,500కు కొనుగోలు చేశారు. రెండు నెలల్లో 50వేల టన్నులు వివిధ జిల్లాలలోని గోడౌన్లకు యుద్ధ ప్రాతిపదికన స్టీల్ను తరలించారు. 1,90,000 టన్నులు స్టీల్ కొనుగోలులో మార్కెట్ ధర కంటే కనీసం రూ.5వేలు అదనపు రేటును లెక్కిస్తే 950 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగింది. పూర్తయిన గృహాలకు ఇంటిపై రంగుల బార్డర్ వేసేందుకు ఇంటికి 1100 రూపాయలు చెల్లించారు. వాస్తవికతలలో 500 రూపాయలు మాత్రమే. పది లక్షల గృహాలకు 600 రూపాయలు మేర 60కోట్ల రూపాయలు అధికారులు దోచుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1100 రూపాయలను ఎలివేషన్ పెయింట్స్ కు 250 రూపాయలుగా నిర్ణయించింది. వర్లి ఆర్ట్సను ఆన్‌లైన్ నుండి తొగించేశారు. 15లక్షల కుటుంబాలకు లబ్ధిదారుల పేరుతో నేమ్ ప్లేట్లు ఒక్కో ప్లేట్‌కు 110 రూపాయలు చెల్లించారు. వాస్తవానికి 65 రూపాయలు విలువ చేస్తుంది. కూటమి ప్రభుత్వం 110 రూపాయలను 97 రూపాయలకు తగ్గించింది. ఇందులో ఆరు కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయి. కేంద్ర ప్రభుత్వ నిధులలో రాష్ట్రంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపే అధికారులు కనిపించడం లేదు అవినీతిపై పోరాడేందుకు మరో గాంధీ రూపంలో ఒక్క అధికారి రావాల్సి ఉంది. కేంద్ర ఫలాలు లబ్ధిదారులు చేరేందుకు ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో యాకసిరి ఫణి రాజు, గిరిజన మోర్చా ప్రసాదు, సునీల్ రెడ్డి, రత్నం నాయుడు, గిరి కుమార్ గౌడ్, సుబ్బారావు, రాములు, సుజన పద్మావతి, శిరీష, ఆది నారాయణ, సిరివెళ్ల చంద్ర, వెంకటేష్, సెట్టయ్య, వెంకట్రావు, నారాయణ యాదవ్. సుబ్బయ్య యాదవ్, టి.శ్రీనివాసులు, ప్రభాకర్, రఘు రామయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీటీ బాబును పరామర్శించిన గూటూరు కన్నబాబు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు వాకిచర్ల వీర ప్రతాప్ (ఎంబీటీ బాబు)కు కాలికి ఇటీవల శస్త్రచికిత్స జరగడం తో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గూటూరు మురళీ కన్నబాబు ఆయన నివాసంకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు గూటూరు మురళి కన్నబాబుకు శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని పలు విషయాల పట్ల పిచ్చాపాటిగా చర్చించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఉండాలని ప్రతిపక్ష వైయస్సార్సీపీ అబద్ధపు ఆరోపణలను తిప్పికొట్టాలని, త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కొరకు అందరు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలకు ఎల్లపుడు తోడుగా ఉంటానని కన్నబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు డాక్టర్ షేక్ ఖాజామియా, ఎంపీటీసీ సభ్యురాలు భర్త షేక్ ఆఫ్జల్, మాజీ ఎంపీటీసీ షేక్ ఖాదర్ బాషా, షేక్ యస్ దాని, నీలం గోవిందయ్య, షేక్ రఫీ, సయ్యద్ అస్మాత్, నలిశెట్టి శ్రీను, చదలవాడ కిషోర్, వాకిచర్ల మస్తానయ్య, కన్నయ్య ఖాజా మొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వక్ఫ్ చట్టం రద్దు కోరుతూ భారీ ర్యాలీ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానం నుండి మెయిన్ బజారు మీదుగా జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 నూతన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలంటూ ముస్లిం పెద్దలు, నిరసన ర్యాలీ చేపట్టారు. నల్ల బ్యాడ్జీలతో వక్ఫ్ చట్టంపై తమ నిరసన తెలుపుతూ మెయిన్ బజారు మీదుగా నినాదాలతో ప్లయ్ కార్డులు పట్టుకొని తమ నిరసన వ్యక్తం చేశారు. పాత పంచాయితీ బస్టాండ్ నుండి పెద్ద మసీదు వరకు మసీదు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ముస్లిం పెద్దలు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మొండిగా ప్రవేశపెట్టిన 2025 నూతన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ముస్లిమ్స్ వక్ఫ్ బోర్డులో హిందువులును తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం నాయకులు, ముస్లిం సోదరులు, ముస్లిం యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి ఘటనలు జరగకుండా కావలి డీఎస్పీ శ్రీధర్ ఆదేశాల మేరకు సీఐ వెంకట్రావ్ సహాయంతో స్థానిక ఎస్ఐలు ఇంద్రశేఖారెడ్డి, శ్రీనివాసులు, సీతారామపురం, దూతలూరు, వరికుంటపాడు ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు.

# టీడీపీ సభ్యత్వం కార్డులు పంపిణీ చేసిన చల్లా



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం ఏకిస్తీ పురం పంచాయతీలోని చింతలపాలెం గ్రామంలో 173, 174 బూత్‌ల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో తెలుగుదేశం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్డులనుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం సభ్యత కార్డుల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. కార్డు దారుడు ఏదైనా ప్రమాదంలో మరణించినట్లయితే 5లక్షలు తన కుటుంబానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. సాధారణ మరణానికి అయితే రెండు లక్షలు కార్డు ద్వారా అందుతుందని తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశం సభ్యత్వం అతనికి భరోసాను కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వింజమూరు పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, స్థానిక గ్రామ సీనియర్ నాయకులు దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, కంచర్ల శ్రీనివాసులు, దాట్ల కృష్ణారెడ్డి, లక్కు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తగిన జాగ్రత్తలు వహించి నివారించుకోవలసిన అవసరం ఉందని అగ్నిమాపక కేంద్రాధికారి ఎం.చంద్రమౌళి తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 5వరోజు స్థానిక సుభాషిని ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్) వద్ద అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయిల్ ప్రమాదాలు జరిగినట్లయితే ఏ విధంగా నియంత్రించుకోవాలో ప్రత్యక్షంగా డెమో ద్వారా తెలిపారు. అలాగే ఆయిల్‌కు అగ్ని వచ్చే పదార్థాలు గానీ వస్తువులు గాని దూరంగా ఉంచుకోవాలన్నారు. ప్రమాదం జరిగితే తగిన విధంగా నివారించుకోవాలన్నారు. ప్రధాన రహదారి యందు అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తే కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లయితే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమం పెట్రోల్ బంక్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బంది ఎశ్రావణ్ తదితరులు ఉన్నారు.

# సైడు కాలువలలో మురుగు తొలగింపు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని సైదాపురం పంచాయతీ 13వ వార్డు అరుంధతి వాడలో ఉన్నటువంటి సైడు కాలువలలో వ్యర్థాలతో మురికిగా దుర్వాసనతో ఉన్నటువంటి సైడు కాలువపై స్పందించిన పంచాయతీ అధికారులు తక్షణమే పంచాయతీ కార్మికుల ద్వారా మురికిగా దుర్వాసన ఉన్నటువంటి సైడు కాలవను శుభ్రపరుస్తున్న దృశ్యం. పారిశుద్ధ్య లోపం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడతాయన్న ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ వెందోటి శారద, ఉప సర్పంచ్ బోలిగర్ల శివకుమార్ పంచాయతీ కార్మికుల ద్వారా కాలువ కూడికను మురికిగా ఉన్నటువంటి నీటిని తొలగించారు.

# సాధారణ స్థితికి ప్రభుత్వ వ్యవస్థలు

- అభివృద్ధి గమనంలో కూటమి ప్రభుత్వం
- నాయుడుపాలెంలో సీసీ రోడ్లు, ఆర్వో ప్లాంట్ ప్రారంభం
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం రామదాసుకండ్రిగ పంచాయతీ నాయుడుపాలెంలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, ఆర్వో ప్లాంటును శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. వారి గ్రామంలో ఈ కార్యక్రమం జరిగే సందర్భంలో గ్రామవాసులు ఘనంగా స్వాగతం పలికారు. మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొదటిసారి తమ గ్రామాన్ని సందర్శించిన సోమిరెడ్డి, ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, "వైసీపీ పాలనలో కుప్పకూలిన ప్రభుత్వ వ్యవస్థలను టీడీపీ కూటమి ప్రభుత్వం తిరిగి గాడిలో పెట్టి, ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తోందన్నారు. ఇక ప్రభుత్వ చర్యల గురించి ఆయన వెల్లడించారు. ప్రతి శాఖ పరిధిలో సంబంధిత పనులు జరుగుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్లలో సబ్సిడీ రుణాల పంపిణీ తిరిగి ప్రారంభమైంది.ఇరిగేషన్ కాలువల పునరుద్ధరణ కొనసాగుతోంది. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరంగా కృషి చేస్తున్నామని, అంతేకాక, అభివృద్ధి, సంక్షేమం మళ్లీ గాడిలో పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## అన్నీ స్కూళ్లకు ఒకే నిష్పత్తిలో ఉపాధ్యాయులను ఇవ్వాలి : పీటీఎఫ్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో ఫూలే టీచర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు అన్నం శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిలి సురేష్ ప్రభుత్వం ప్రాథమిక తరగతులు ఉన్న అన్నీ స్కూల్స్ నందు ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ఒకే విధంగా ఉండేలా చూడాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో ప్రాథమిక తరగతులకు, మిగిలిన ఫౌండేషన్, బేసిక్ ప్రైమరీ స్కూళ్ల ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిలో తేడాలు ఉండే విధంగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను కేటాయిస్తున్నదని, అన్నీ రకాల స్కూల్స్ నందు ప్రాథమిక తరగతులు బోధించే ఎస్జీటీ పోస్టులు కేటాయించడంలో వ్యత్యాసాలు ఉండటం సరికాదని, ఈ విధానం అనుసరించడం వల్ల ఫౌండేషన్ స్కూల్స్ బేసిక్ ప్రైమరీ స్కూల్స్ పూర్తిగా నిర్వీర్యం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం ప్రాథమిక తరగతులు ఉన్న అన్నీ స్కూల్స్ నందు ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ఒకే విధంగా ఉండేలా చూడాలని కోరారు. బేసిక్ ప్రైమరీ స్కూల్స్ నందు 20 మంది వరకు ఒక ఎస్జీటీ, 21 నుంచి 60 వరకు 2 ఎస్జీటీలు, 60నుంచి 90 వరకు 3 ఎస్జీటీలు ప్రభుత్వం కేటాయిస్తున్నది. అదేవిధంగా ఫౌండేషన్ స్కూల్స్ నందు 30మంది వరకు 1ఎస్జీటీ కేటాయిస్తున్నది. ఉన్నత పాఠశాలలో ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేసే క్రమంలో అది మోడల్ ప్రైమరీ స్కూల్ అయితే ఐదు మంది టీచర్లను ఇవ్వడం జరుగుతుంది. ఒకవేళ అలా కానప్పుడు 1 నుంచి 10 మంది వరకు ఇద్దరు టీచర్లను, 11నుంచి 30మంది వరకు ముగ్గురు టీచర్లను, 31 నుంచి 40వరకు నలుగురిని 45 పైబడితే మోడల్ స్కూల్‌గా పరిగణించి 5 మందిని ఇచ్చే ప్రతిపాదన ఉంది. ఇదేవిధంగా ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి విధానాన్ని బేసిక్ ప్రైమరీ స్కూల్ మరియు ఫౌండేషన్ స్కూల్స్‌కు కూడా వర్తింపజేయాలి.

## టపాసుల దుకాణం తనిఖీ : నగిరి డీఎస్పీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :** కార్వేటినగరం మేజర్ పంచాయతీ చింత తోపు వద్ద ఉన్న టపాసుల గోడౌను నగిరి సబ్-డివిజనల్ పోలీస్ అధికారి సయ్యద్ మొహమ్మద్ అజీజ్, సిఐ. హనుమంతప్ప పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న టపసుల గోడౌన్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణ దారులతో నగరి డిఎస్పి మాట్లాడుతూ.. ఓపెన్ జ్వాలలను నిషేధించండి, స్పార్క్ ప్రూఫ్ లైటింగ్‌ను ఉపయోగిం చండి. బాణసంచా వేడి వనరులు, సూర్యకాంతి, విద్యుత్ పరిక రాల నుండి దూరంగా ఉంచండి. అగ్నిమాపక యంత్రాలను ఇన్ స్టాల్ చేయండి, నిర్వహించండి. సమీపంలో ఇసుక, నీటి బకెట్లు ఉంచండి. అత్యవసర నిష్క్రమణలు స్పష్టంగా గుర్తించబడి అందు బాటులో ఉండేలా చూసుకోండి. వస్తువులను సురక్షితమైన, స్థిరమైన పద్ధతిలో ప్రదర్శించండిచాలా ఎత్తుగా పేర్చకుండా ఉండండి. బాణసంచా దగ్గర మొబైల్ ఫోన్ వాడకాన్ని పరిమితం చేయండి. బాణసంచా పిల్లలకు అందుబాటులో లేకుండా ఉంచండి,నిల్వ పరిమాణం దుకాణం లేఅవుట్‌పై స్థానిక నియమాలను పాటిం చండి, ప్రథమ చికిత్స వస్తు సామగ్రిని అందుబాటులో ఉంచండి ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్ కుమార్ సిబ్బంది టపాసులు దుకాణదారులు పాల్గొన్నారు.

## మండలంలో ఉన్న చర్చలలో గుడ్ ఫ్రైడే వేడుకలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :** కార్వేటినగరం మండలంలో ఉన్న అన్ని ప్రధాన చర్చిల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించుకున్నారు. కార్వేటినగరం మేజర్ పంచాయతీ బీసీ కాలనీ వద్ద వెలిసిన బేతేల్ షారోన్ చర్చ్ లో పాస్టర్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు శిలువ వేసి జ్ఞాపకంగా క్రైస్తవులు గుడ్ ఫ్రైడే అని జరుపుకుంటున్నారు. విశ్వాసకులంతా ఈరోజు పవిత్రమైనదిగా భావించి యేసయ్య సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన శిలువపై ప్రాణాలర్పించారని, తిరిగి మూడోరోజు సమాధి నుంచి లేస్తారన్నారు. పొరుగు వారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలి అంటూ తాను భూమిపై జీవించిన రోజుల్లో బోధనలు చేశారని యేసుక్రీస్తు శుక్రవారం సిలువ వేయబడ్డారు. ఏసుక్రీస్తు మరణించిన శుభదినాన్ని శుభ శుక్రవారం కొత్త శుక్రవారం దేవుని సమాధిలో విశ్వాసకులంతా కలిసి సిలువలో దేవుడు పలికిన ఏడు మాటలు గురించి ఒక్కొక్క మాట తీసుకుని ఆ మాటలు వివరించడం జరిగింది. చర్చికి వచ్చిన విశ్వాసకులందరికీ భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వాసకులు బాబు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సరస్వతి కేఫ్ హోటల్‌ను

## ప్రారంభించిన ఎమ్మెల్యే

**పలమనేరు, మేజర్‌న్యూస్:** చెన్నై బెంగళూరు జాతీయ రహదారి ప్రక్కన గంగవరం మండలంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద నూతనంగా సరస్వతి కేఫ్ హోటల్ లను పలమనేరు శాసనసభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డి శుక్రవారం ఉదయం ప్రారంభించడం జరిగింది. సరస్వతి కేఫ్ హోటల్ యజమాని, బాస్ ప్రెసిడెంట్ రూపేష్ ఎమ్మెల్యే కి బ్యాండ్ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన హోటల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సోమశేఖర్ గౌడ్, మురళి, కుట్టి, జగదీష్, మంజు, బి ఆర్ సి కుమార్, గిరి, నాగరాజా, సుబ్రమణ్యం గౌడు, ఖాజా, మదన్, మా భాష, లోకేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించండి

**పలమనేరు, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలోని కోలమాసన పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సి హెచ్ ఓ అసోసియేషన్ ప్రెసిడెంట్ కల్పన ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖలో ఎన్ హెచ్ ఎం కింద సిహెచ్వోలుగా పనిచేస్తున్న వారికి గత రెండు సంవత్సరాలుగా జీతభత్యాలు ఇవ్వడం లేదని ఎన్నో సమస్య లను ఎదుర్కొంటున్నామని వారు దీనికి సంబంధించిన మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు తమ న్యాయమైన డిమాండ్ల తో పాటు జీతభత్యాలను వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక పి హెచ్ సి కోలమాసనపల్లె ఆరోగ్య కేంద్రం నందు విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.

## ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించిన మాలేపాటి సోదరులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలోని వెలుపోలు సెంటర్ వద్ద ఏర్పాటు చేస్తున్నటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, స్వర్గీయ నందమూరి తారక రామారావు వారి విగ్రహాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బరాయుడు, మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలపాటి రవీంద్ర నాయుడు విగ్రహాలను శుక్రవారం పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులను చేస్తున్న పని సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలోనే విగ్రహాలను పూర్తి ఎందుకు పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కృష్ణపట్నంలో మత్స్యకార బోట్లకు ఎన్యూమరేషన్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇస్తున్న జీవన భృతి కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో శుక్రవారం కృష్ణపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని మత్స్యకార గ్రామాల్లో ఎన్యూమరేషన్ కార్యక్రమాన్ని గ్రామ సచివాలయం మత్స్య శాఖ సహాయకులు డాక్టర్ వెంకటేశ్వర్లు నిర్వహించారు. అర్జాటిపాలెం గ్రామం ఫిషింగ్ ల్యాండ్ సెంటర్ వద్ద కార్యక్రమం జరిగింది. మత్స్య శాఖ ద్వారా రిజిస్ట్రేషన్ చేయబడిన బోట్లకు ఎన్యూమరేషన్ చేశారు. మత్స్యకారులవద్ద ఉన్న ఆధారాలను ఆన్లైన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మత్స్య సహాయకులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే జీవనభృతి ఇస్తుందని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సాయం వచ్చే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాపులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే

**ఓజిలి, మేజర్‌న్యూస్ :** జగతికి శాంతి సందేశానిస్తూ క్రీస్తు శిలువనెక్కిన రోజైన గుడ్‌ఫ్రైడే సందర్భంగా ఓజిలి మండల కేంద్రంలోని సెయింట్ జాన్ లూథరన్ చర్చిల్లో ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గుడ్ 'ఫ్రైడే' సందర్భంగా భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం 11.30 గంటలకు శిలువ ఊరేగించిన అనంతరం మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రార్థనలు జరిగాయి.ప్రత్యేక ప్రార్థనల మధ్య భక్తులు గురువుల ఆశీర్వాదాలు పొందారు. శుభ శుక్రవారం ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజు. లోక పాపములను పోగొట్టుటకు శిలువ ఎక్కాడు. ఆ రోజున పలికిన 7 ప్రవచనాలను భక్తులు ధ్యానం చేయడం ఈరోజు ప్రత్యేకత అని పేర్కొన్నారు. చర్చిల్లో పాస్టర్లు దైవసందేశం చేశారు.అనంతరం ఏసయ్య భక్తి గీతాలు ఆలపించారు. ఓజిలి మండలంపరిధిలోని పలు చర్చిల్లో జనాలు భారీగా తరలిరావడంతో చర్చి ప్రాంతం కిటకిటలాడింది. ఈ భక్తుల సౌకర్యార్థం చర్చి ప్రాంగణంలో టెంట్లు, శామియానాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ పి.రాజారత్నం, పిసిసి చైర్మన్ వి.యోహాన్, టి ఆనందరావు,వి. బాబు జాన్సన్, జె. జాన్ సంపత్ కుమార్,బి. మైఖేల్, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కులాలు, మతాలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలని తెలుగుదేశం తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం. సుబ్బ య్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. వైసీపీని ప్రజలు ఛీ కొట్టడంతో జగన్ తన ఉనికిని చాటుకోవడానికి కుల రాజకీయాలకు తెరదీ శారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి క్రిస్టియన్లను రెచ్చగొట్టేందుకు ప్రయ త్నించారు. తిరుమలలో గోవులు చనిపోయాయంటూ మరో కుట్రకు తెర లేపారు. వక్స్ బిల్లుపై పార్లమెంట్‌లో ద్వంద్వ వైఖరి అవలంబించి తిరిగి ముస్లింలను రెచ్చగొడుతోంది. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో వైసీపీ నాయకులు కుట్రలు చేయడం చూస్తే ఊరుకునేది లేదు అని సుబ్బయ్య హెచ్చరించారు.

## జీవన నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలం లోనిఎర్రగుడిపాడులో నేతాజీ బాలలు విద్యార్థి సంఘం విద్యార్థులకు యువతకు జీవన నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్ విశ్లేషణాత్మక నైపుణ్యాలు సృజనాత్మకత లక్ష్యాలు సంఘర్షణ పరిష్కారం నైపుణ్యాలు లక్ష్యం ఏర్పాటు సమస్యలు ఏర్పడినప్పుడు పరిష్కరించుకునే విధానాలుపై ప్రగతి సంస్థ అవగాహన కల్పించారు. విద్యార్థులకు గ్రామీణ యువతకు ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నారాయణ శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకుని భవిష్యత్తుపై తమ లక్ష్యాలను వ్యక్తపరిచారు. బోర్డుపై చిత్రాలు ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసు కున్నారు. ఈ కార్యక్రమంలో బాల సంఘాలు విద్యార్థులు గ్రామీణ యువత ప్రగతి సంస్థ శ్రీకాళహస్తి సమన్వయకర్త చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## షెకీనా చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి కె బి లేఔట్ లోని షెకీనా చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ప్రార్ధన సీనియర్ పాస్టర్. అరుల్ అరసు, పాస్టర్. జోయల్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే ప్రార్ధన లు ఘనముగా నిర్వహించారు. మానవాళి పాప విమోచన కొరకు కల్వరి సిలువలో ప్రాణ త్యాగం చేసిన యేసుక్రీస్తును స్మరించుకుంటు, క్రీస్తు సిలువలో పలికిన అమూల్యమైన ఏడు మాటలను ఏడుగురు వ్యక్తులు ప్రసంగించారు. క్రీస్తు చూపిన ప్రేమ, క్షమాపణ, కనికరము, దయా, జాలి మహోనతమైనదని, మనుషులందరిలో క్రీస్తు చూపిన ప్రేమ మార్గములో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిస్టోఫర్ సామ్యూల్, జెర్మియా, మోషే, సుసన్, హిప్సిబా, జెస్సీ, దెబోరా పాల్గొని సిలువలో పలికిన ఏడు మాటలు గూర్చి బోధించిరి. పెద్ద ఎత్తున క్రైస్తవలు పాల్గొన్నారు.

## సామంచి శుభలక్ష్మమ్మకు నివాళులు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు మాతృమూర్తి శుభలక్ష్మమ్మ కు నాయుడుపేట పట్ట ణానికి చెందిన బిజెపి నేతలు ఘన నివాళులర్పించారు. సామంచి శుభ లక్ష్మమ్మ గత కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ గురువారం సాయంత్రం కన్ను మూశారు. సమాచారం తెలుసుకున్న బిజెపి ఎస్సీ మో ర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి బొల్లకాయల విజయభాస్కర్, బిజెపి తిరుపతి జిల్లా మాజీ కార్యదర్శి ఆశా చెంచు కృష్ణయ్య, బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు కొప్పోలు సుబ్రహ్మణ్యం లు శు క్రవారం తిరుపతి లోని సామంచి శ్రీనివాసులు నివాసానికి చేరుకొని శుభలక్ష్మమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సామాజి శ్రీనివాసులు కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## ట్రాఫిక్ సమస్యపై అవగాహన



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వ్యాపారస్తులతో ట్రాఫిక్ సమస్యపై అవగాహన సదస్సును నగిరి డిఎస్పి సయద్ మహ్మద్ అజీజ్ వారు, కార్వేటినగరం సీఐ హనుమంతప్ప, కార్వే టినగరం ఎస్సై రాజకుమార్ కార్వేటినగరం టౌన్ నందు, వ్యాపార సముదాయముల ముందు ఆక్రమణలను తొలగించాలని, వారి వారి సముదాయం నందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒకటి రోడ్ కనబడే విధంగా ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని, ఆక్రమణలను ఒక వారం లోపల తొలగించాలని లేని యెడల చట్టపరమైన చర్యలు తిసుకోబడునని వ్యాపారస్తులతో తెలిపారు. సిబ్బంది వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ విప్‌చే స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ శనివారం ఉదయం 9 గంటలకు కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు స్వచ్ఛాంధ్రా కార్యక్రమంలో పాల్గొంటారు. జరుగుతుందని ఎంపీడీవో చంద్రమౌళి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెంగల్రావ్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు అందరూ హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

# అబాకస్ విద్యతో గణిత సమస్యలకు చెక్

### - ప్రముఖులు డాక్టర్ విశ్వనాథ రెడ్డి

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** వేసవికాలంలో కాలమును సద్విని యోగం చేసుకొని గణిత సమస్యలకు చెక్ పెట్టే విధంగా తయా రు కండి అని విద్యార్థులకు పిలుపునిస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో నెగ్గా లంటే గణితంపై పట్టు ఉండాలని, నేడు రేపు జరగబోయే సైనిక్, నవో దయ వంటి కాంపిటీషన్ పరీక్షలకు అబాకస్ విద్య ఎంతో దోహ దపడుతుందని ముఖ్య అతిథిగా వచ్చిన రాయలసీమ రీజినల్ ప్రెసి డెంట్ ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనే జ్మెంట్, (అపుస్మా) డాక్టర్ ఎన్ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. స్థానిక బైరాగి పట్టెడ ఆర్చ్ సమీపంలోనే ఆర్కే అబాకస్ ఎడ్యుకేషన్ నందు గురువారం వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఆర్కే బ్యాకస్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మానవదేహానికి ఆహారం ఎంత అవస రమో, అదేవిధంగా మన మేధోశక్తికి అబాకస్ విద్య అంతే దోహదప డుతుందని తెలిపారు. అపుస్మా స్టేట్ జాయింట్ సెక్రెటరీ బిజీ రఘు నారాయణరావు మాట్లాడుతూ మన పూర్వీకుల నుంచి వేద గణితం అబాకస్ వంటి విద్య ఆనవాయితీగా ఎంతో చాకచక్యంగా క్షణకాలంలో ఎంత పెద్ద సమస్య నైనా అవలీలగా పరిష్కరించగలరని తెలిపారు. అపుస్మా జిల్లా అధ్యక్షుడు ఓబుల వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుంచే విద్యాబుద్ధులు చక్కగా నేర్చుకొని దేశాభివృ ద్ధికి తోడ్పడాలని, అదేవిధంగా వేసవి కాలములో సమయం వృధా చేయకుండా నైపుణ్యం పొందుటకు వేసవి శిక్షణ తరగతులకు వెళ్లి మంచి నైపుణ్యాన్ని పొందాలని తెలిపారు. అపుస్మా జిల్లా సెక్రెటరీ రవీం దర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తు దృష్ట్యా శారీరక వ్యాయా మంతో పాటు మానసిక వ్యాయామం ఎంతో అవసరం అనేది అబాకస్ వేదిక్ మ్యాథ్స్ విద్య ద్వారా వస్తుందని తెలిపారు. అపుస్మా తిరుపతి సిటీ ప్రెసిడెంట్ పిల్లల యొక్క జ్ఞాపకశక్తి విచక్షణా జ్ఞానం, ఆలోచన శక్తి వృద్ధి చెందాలంటే వేదిక్ మ్యాథ్స్, అబాకస్ వంటి శిక్షణా తరగ తులు చాలా అవసరం అని తెలిపారు. ఈ వేసవి శిక్షణ శిబిరాలు ఎం ఆర్ పల్లి–9989500074, కేటీ రోడ్–7386502450, బైరాగి పట్టెడ –9000976246 ఆర్చి నందు నిర్వహించడం జరుగుతుందని, సమయము ఉదయం 7 గంటలు మొదలుకొని 12 గంటలకు ముగు స్తుందని, అలాగే సాయంకాలం 4 గంటలు మొదలై 9 గంటలకు ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. కె అబాకస్ డైరెక్టర్ ఆర్కే విమలా రెడ్డి, డాక్టర్ శ్రీరాం బాబు, అన్నమయ్య బీసీ జనరల్ సెక్రెటరీ అనగానే రెడ్డప్ప, అపుస్మా నాయకులు వెంకటేష్ బాబు ( కుమార్ హై స్కూల్ ), ఆర్కే అబాకస్ కోఆర్డినేటర్ సి మల్లారెడ్డి తదితరులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ సాగు వైపు మొగ్గు చూపాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాయలచెరువు గ్రామంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై




అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులు వాడకానికి స్వస్తి పలికి కషాయాలతో పూర్వ పద్ధతులు పంటలను సాగు చేయడం ద్వారా భూమి ఆరోగ్యంగా ఉంటుందని తద్వారా పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడం ద్వారా ప్రజలు కూడా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందటానికి వీలుంటుందని చెప్పారు. ఇండ్ల వద్ద పెరటి తోటలు సాగు చేసి ఇంటి వాడకానికి కూడా ఆకుకూరలు కూరగాయలను పండించుకోవచ్చని పేర్కొన్నారు. మన పెద్దలు ఆకులు అలములుతో సాగు చేసి వాటి ద్వారా పండించిన పంటలను ఆహా రంగా తీసుకునేటప్పుడు 100 సంవత్సరాలు పైన జీవించేవారని గుర్తు చేశారు. అనంతరం ఎంటీ రంగయ్య ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై అవగా హన కల్పిస్తూ ప్రకృతి వ్యవసాయ సాగు విధానంపై అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ప్రతినిధులు లాలమ్మ, సుబ్రమణ్యం రెడ్డి, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమాదాలను అరికడదాం



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** ప్రస్తుత వేసవిలో జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమా దాలు నివారించాలని నాయుడుపేట అగ్ని మాపక కేంద్రం ఇం చార్జ్ అధికారి డివి రమణయ్య అన్నారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలనిఅగ్ని ప్రమా దాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ఓజిలి మండల కేంద్రంలో ఉన్న సిఎన్‌జి గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్యాస్ సిలిండర్లు లీకై అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డెమో ద్వారా చేసి వివరించారు. ప్రతి ఒక్కరూ అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం లీడింగ్ ఫైర్ మాన్ అమరావతి చంద్రబాబు,ఫైర్ మెన్ లు ఏ.సందీప్, ఎం.నాగరాజు, కే పోలయ్య, హెచ్ బాలాజీ,సుబ్రహ్మణ్యం, రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఓం శక్తి ఆలయంలో గంజి ప్రసాద వినియోగం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపాలిటీ నగరి పట్టణం వెలసియున్న మరువత్తూర్ ఆదిపరాశక్తి ఆయన వద్ద గంజి మరియు మజ్జిగ ప్రసాదం వినియోగం చేయడమైనది. తిరుమలకు వెళ్ళు బాటసారులకు, స్థానిక సంస్థలలోపనిచేయు పనివారికి కాస్తంత




ఉపశమంగా ప్రతినిత్యం గంజి ప్రసాదం విని యోగం జరుగు తోంది ఎండాకాలము వెళ్లేంత వరకు గంజి మరియు మజ్జిగ పంపిణీ చేయబడు తుంది ఆలయ కమిటీ సభ్యులు తెలియజేసారు.

## ఎన్డీఏ వాక్స్ చట్టం రద్దు చేయాలి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత దేశంలో ముస్లింలకు అన్యాయం చేసే వాక్స్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి అని జేఏసీ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలో పెద్ద మసీదు వద్ద నిరసన తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు. ముస్లిం నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మాజీవాక్ఫ బోర్డ్ చైర్మన్ షేక్ సిరాజ్ భాష నియోజకవర్గం మైనార్టీ సెల్ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫరీద్ ఖాన్ పట్టణ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషాగోరా యాంటీ కరప్షన్ డిస్టిక్ ప్రెసిడెంట్ లాలు. అస్లాం. అబ్దుల్ కలాం. అన్ను. షేక్ ఫజల్. మీర్జాన్ సాహెబ్ మక్కా మసీద్ ముత్తవల్లి. ఇలియా హు సేన్. శ్రీకాళహస్తి ప్రభుత్వ ఖాజీ మసీదు మౌలానాలు. రేహాన్.ఉస్మాన్ గని. జేసుద్దీన్. ముస్లిం నాయకులు సిపిఎం జిల్లా నాయకులు బాలసుబ్రమణ్యం ఎన్‌ఎం షరీఫ్ జేవిసి సీనియర్ సిపిఎం నాయకుడు గంధం మణి. సిపిఎం పార్టీ కార్యదర్శి పి గురవయ్య. సిపిఎం నాయకులు రాజా తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే వేడుకలు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుం టలో బెరాకా ప్రార్థనా మందిరంలో జరిగిన గుడ్ ఫ్రైడే వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తలపా దామోదరం రెడ్డి. శు క్రవారం స్థానిక నాయకులతో కలిసి తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఏసుక్రీస్తు మానవాళి కోసం ఆయన చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే అత్యంత పవిత్రమైన దినం గుడ్ ఫ్రైడే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, గుణశేఖర్, ఆసిఫ్, నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరత్నం, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తుకూరును మోడల్ విలేజ్‌గా ఏర్పాటు



## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామపంచాయతీని మోడల్ విలేజ్‌గా రూపాంతరం చేస్తామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద అదాని కృష్ణపట్నం పోర్ట్ అధికారుల సమక్షంలో మోడల్ విలేజ్ పై సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ బాబు, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్య, పోర్ట్ సీఈఓ జగదీష్ పటేల్, నాగ సంతోషి, తాసిల్దార్ స్వప్న, ఎంపీడీవో నాగమణి, ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. చంద్రబాబు హయాంలోనే కృష్ణపట్నం పోర్టు నిర్మాణానికి పునాది ఏర్పడిందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామపంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కృష్ణపట్నం పోర్ట్ అధికారులను సూచించారు. అధాని కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం ద్వారా ముత్తుకూరు మోడల్ విలేజ్‌గా ఏర్పాటు చేసుకునేందుకు అందరూ కలిసి రావడం చాలా సంతోషకరమైన అంశం అన్నారు. క్రీడా రంగాన్ని కూడా ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు. అదేవిధంగా ముత్తుకూరు హైస్కూల్ మోడల్ స్కూల్‌గా ఏర్పాటు చేస్తామన్నారు. ఇలా ఉండగా బూడిదగుంట రైతాంగానికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈదురు రామ్మోహన్‌రెడ్డి, రమేష్ శర్మ విష్ణువర్ధన్ రావు, పార్టీ జనరల్ సెక్రటరీ మల్లికార్జున యాదవ్, తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెడకాల కాంతారావు, మైనార్టీ నాయకులు షేక్ అలిముత్తు, మత్స్యకారసంఘం నాయకులు వావిళ్ళ జనార్దన్, జాతీయ మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా, తెలుగు యువత కమిటీ కార్య నిర్వాహక కార్యదర్శి దండు శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు శిలువను మోసిన గునుకుల కిషోర్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గుడ్ ఫ్రైడే నాడు మానవుల కష్టాన్ని, పాపాన్ని వారి శిక్షను, క్రీస్తు స్వీకరించి శిలలను భరించి శిలువను మోసారని పురాణాలు చెబుతున్నాయి. నెల్లూరు సిటీ, కపాటిపాలెం నందు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ శిలువను మోసి క్రైస్తవ సోదరుల ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరుల ప్రార్థనలు ఫలించి, భక్తి భావాలతో వారి హృదయాలు నిండాలని పుణ్యమూర్తులు సూచించిన జాలి, కృప, దయ, ప్రేమ ప్రతి మానవులు కలిగి ఉండాలన్న అన్ని మతాల సారాంశం తెలుసుకొని సత్ప్రవర్తన కలిగి ఉండాలని కోరుతున్నామన్నారు. తండాల వాసుల కష్టాలను తెలుసుకుని అడవి తల్లికి ఇచ్చిన మాట ప్రకారం కొండమిట్టల్లో రోడ్లు వేసి పలకరించేందుకు వెళ్ళిన పవన్ కళ్యాణ్ చెప్పులు లేని కాళ్ళను చూసి వారందరికీ చెప్పులు బహుకరించి వారి మోముతో వెలుగు చూపి సాటి మానవుని కష్టాన్ని స్వీకరించిన వారి స్ఫూర్తి ముందుకు నడిపిస్తూ పేదల జీవితాలను మార్చేందుకు ప్రయత్నిస్తున్న విశ్వ నరుల స్ఫూర్తిని సాగిద్దాం లోక శాంతి కై కలసి ప్రయాణిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు ఆరాధకులు, క్రైస్తవ సోదరులతో పాటు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, 51వ డివిజన్ నాయకులు సనత్‌కుమార్, గజరాజు శాంతి కళ, మౌనిష్, జనసేన నాయకులు నరహరి, హేమచంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్య ఉద్దేశం



## ఇంటింటికి ప్రచారంలో ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో శుక్రవారం 39వ వార్డులో వార్డు టీడీపీ ఇన్‌చార్జ్‌లు నాయకులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వీలైనంత వరకు అక్కడి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు తగు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 'సమస్య మీది పరిష్కారం' నాది అనే నినాదంతో కావలి పట్టణంలోని ప్రతి వార్డు పర్యటిస్తున్నానని అన్నారు. ఆ విధంగానే 39వ వార్డు ఎక్స్‌టెన్షన్ ఏరియాలో ఉండని అనేక సమస్యలు ఈ ప్రాంతంలో పెరుగుపోయి ఉన్నాయని, గత ప్రభుత్వ అవిఫల్యం ఇక్కడ పుష్కలంగా కనిపిస్తుందని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వ పాలకులు విఫలమయ్యారని తెలిపారు. ఇక్కడ ఎక్కువగా విద్యుత్ సమస్యలు ఉన్నాయని రెండు నెలల్లో లో వోల్టేజి ఇతర విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపిస్తామని తెలిపారు. అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్లు కొత్త లైన్లు వేసి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. అస్తవ్యస్తమైన లేఔట్ల వలన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని మెరుగుపరుస్తామని తెలిపారు. ఏడాది చివరిలోపు సిమెంట్ రోడ్లు వేయించడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యానికి చమర గీతం పాడుతామని తెలిపారు. కావలిలో రామరాజ్యాన్ని నడిపిస్తామన్నారు. సామాన్య పేద ప్రజలు జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, తహసిల్దారి శ్రావణ్ కుమార్ వివిధ శాఖల అధికారులు టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు స్థానిక వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా గ్రామానికి రహదారి ఏర్పాటు చేయండి

- చిట్టేటి మిట్ట గ్రామస్తుల వేడుకోలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని చిట్టేటి మిట్ట గ్రామానికి రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్తులు వేడుకుంటున్నారు. గ్రామంలో సుమారు 50 కుటుంబాల వారు నివాసము అంటున్నారు. ప్రతి విషయానికి వారు వింజమూరు పట్టణానికి రావలసి ఉంది వింజమూరు నుండి సుమారు ఒకటిన్నర కిలోమీటర్లు దూరంలో ఈ గ్రామం ఉంది. గ్రామంలోని వ్యక్తులు రావాలంటే సరైనటువంటి రహదారి లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామం నుండి విద్యార్థులు పట్టణంలోని పాఠశాలలకు వెళ్లాలంటే ఎవరు అసౌకర్యంగా ఉందని తెలియజేస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే విద్యార్థులు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బంది కరంగా ఉంటుందని వారు ఈ పరిస్థితుల్లో విద్యార్థులను పాఠశాలలకు ఎలా పంపాలో అర్థం కావడం లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనాను సంబంధిత అధికారులు స్పందించి మా ప్రాంత రహదారిని పరిశీలించి సరైన మార్గాన్ని ఏర్పాటు చేయగలరని ఆ గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# మంత్రి నారాయణతో ఎమ్మెల్యే కోటంరెడ్డి భేటి

- పలు కీలక అంశాలపై సుదీర్ఘ చర్చ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని మంత్రి నారాయణ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణను శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి వారు పుష్పగుచ్ఛం అందజేసి బేటీ అయ్యారు. వారి వెంట నెల్లూరు కార్పొరేషన్ ఇన్చార్జ్ కమిషనర్ నందన్ ఉన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కేంద్రంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పలు అంశాలను వారు సుదీర్ఘంగా చర్చించారు. సింహపురి ప్రజల సంక్షేమం, నెల్లూరు అభివృద్ధి ధ్యేయంగా సమిష్టిగా ముందుకెళ్లేందుకు మార్గదర్శకాలు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి సుదీర్ఘంగా మాట్లాడారు. ప్రజాభీష్టం మేరకు నెల్లూరు అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతుందని ఈ సందర్భంగా వారు నిర్ణయించారు.

# మంత్రికి యూటీఎఫ్ వినతిపత్రం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ అంశం గురించి రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి యూటీఎఫ్ నాయకులు శుక్రవారం ఒక వినతిపత్రం అందచేశారు. 117 జీవో రద్దు, పాఠశాలల రిస్ట్రిక్చరింగ్ పై మంత్రిగారికి వివరించారు. మారోజులు, చేర్పుల వివరాలు, సూచనలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ప్రాంతీయ కార్యాలయ కార్యకర్తలు, జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు.